ong-5_ong-5.qxd 4/8/2026 11:54 PM Page 1



## సింగరకొండలో పూజలు నిర్వహించిన శ్రీనివాసరావు,దంపతులు

**అద్దంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో భాస్కర్ సప్లైయిర్స్ అధినేత, టిడిపి పట్టణ సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు, శివకుమారి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాసరావు పుట్టినరోజు పురస్కరించుకొని, వీరు ఆలయాన్ని దర్శించారు. పూజలు అనంతరం శ్రీనివాసరావు దంపతులకు వేదపండితులు, స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు స్వామివారి చిత్రపటాన్ని శ్రీనివాసరావు దంపతులకు అందజేశారు.



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త






## ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 5 వరకు విజయనగరం జిల్లా రాజాం జ్ఞమిత్ యూనివర్సిటీ లో జరిగిన 13వ ఎ పి క్లాసిక్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో ప్రకాశం జిల్లాకు చెందిన క్రీడాకారులు విజయం సాధించారు. వీరిని కలెక్టర్ ఏ.రాజా బాబు , డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజరాజేశ్వరి , ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ జి భక్తుద్రుడు , ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి పవన్ కుమార్ అభినందించారని డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజరాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు.యమ్. ఐశ్వర్య 57 కేజీల విభాగంలో కాంశ్య పథకం , బి. కార్తీక 52 కేజీల విభాగంలో రజిత పథకం , యమ్. సునీత (మాస్టర్స్ 1) 69 కేజీల విభాగంలో కాంశ్య పథకం, జి. శక్తీ ధర శ్రీచంద్ర 120 కేజీల విభాగంలో బం పథకం , యమ్. రాకేష్ +120 కేజీల విభాగంలో బం పథకం , బి. దీపక్ 59 కేజీల విభాగంలో కాంశ్య పథకం , బి.వి. యల్. కుమార్ (మాస్టర్స్ 1) 83 కేజీల విభాగంలో కాంశ్య పథకం , షైక్. మస్తాన్ వళి (మాస్టర్స్ 1) 93 కేజీల విభాగంలో రజిత పథకం సాధించారు.

## నేడు గుంజి హనుమంతరావు దశదిన కార్యక్రమం



**అద్దంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

కొత్తూరు గ్రామంలో 33 సంవత్సరాల పాటు రేషన్‌షాపు డీలరుగా పనిచేసి గత నెలలో గుంజి హనుమంతరావు ఆకస్మికంగా మృతిచెందారు. ఈయన దశదిన కార్యక్రమం గురువారం బల్లికురవ మండలం, కొత్తూరు గ్రామంలోని వారి స్వగృహంలో నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లులో కుటుంబసభ్యులు నిమగ్నమై వున్నారు. గుంజి హనుమంతరావుకు అద్దంకితోపాటు బల్లికురవ, సంతమాగులూరు మండలాలలో బంధుగణం, మిత్రులు, శ్రేయోభిలాషులు వున్నారు. ఇప్పటికే ఆయన తమ్ముడు అద్దంకి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, ఆయన మామ నాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు వున్నఆలకుంట శ్రీనివాసరావులు ఈ దశదిన కార్యక్రమ ఏర్పాట్లను పూర్తిచేశారు.

## బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌పై అధిష్టానానికి ఫిర్యాదు



**జె.పంగులూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ మండల నాయకులకు, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడుగా బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ ముప్పవరం గ్రామంలో పర్యటించడం పట్ల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు మనస్థాపానికి గురి అయినరని క్లస్టర్ ఇంచార్జి కుక్కపిల్ల ఏడుకొండలు అన్నారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మండలంలోని ముప్పవరం గ్రామంలో బుధవారం పర్యటించారు. బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యే కార్యాలయానికి కానీ, మండల నాయకులకు ఎవరికి తెలియకుండా రహస్యంగా పర్యటించడం పట్ల మండల నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు, క్లస్టర్ ఇంచార్జి కుక్కపల్లి ఏడుకొండలు అసహనం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కు మారుపేరు గా తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్త లేకపోతే నాయకుడు లేదని, అలాంటి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే లా ఎవరికి సమాచారం అందించకుండా ఎంపీ కృష్ణ ప్రసాద్ రహస్య పర్యటన చేయడంలో ఏ ఉద్దేశం దాగి ఉందో నని ప్రశ్నించారు. బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ పై తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు క్లస్టర్ ఇంచార్జి కుక్కపల్లి ఏడుకొండల కి మద్దతుగా అసహనాన్ని వ్యక్తం చేశారు.



## ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా సెక్రెటరీ ఇండ్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మామిడిపాలెంలో కేక్ కటింగ్ జరిగింది. ఈ కేక్ కటింగ్ రాష్ట్ర అధ్యక్షులు కోనపు రెడ్డి శివ శంకర్ రావు, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంక మనోజ్ చేతుల మీదుగా కేక్ కటింగ్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కోనపు రెడ్డి శివశంకరరావు మాట్లాడుతూ అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు అభినందించారు. అదేవిధంగా జిల్లా సెక్రెటరీ ఇండ్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో యువతకు మంచి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు అలాగే విద్యా ఉపాధి అవకాశాలు మెరుగైన ఫలితాలతో మంచి భవిష్యత్తు ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నట్టు తెలిపారు.



## డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో ఎస్ఎస్ఎన్ విద్యార్థుల సత్తా

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రకేసరి యూనివర్సిటీ డిగ్రీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలు ఇటీవల ప్రకటించగా అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను అభినందిస్తూ ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో అభినందన సభను ఘనంగా నిర్వహించారు ఈ ఫలితాలలో కళాశాల కు చెందిన టి. సృజనాతార, టి. సమత లు ఆంధ్రకేసరి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించడం ఒక విశేషం ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అధ్యాపకులు మరియు సిబ్బంది విద్యార్థులను హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ అభి నందన సభలో కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యాంస్థులు కస్టపడి చదివి విశిష్ట ఫలితాలు సాధించడం గర్వకారణం అని ఇప్పటికే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో పదకొండుసార్లు ఉత్తమ కాలేజీ అవార్డ్ సాధించిందని భవిష్యత్ లో కూడా ఇలానే మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు. అలాగే ఈ ర్యాంకులు సాధించిన విద్యా ర్థులకు, ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులకు కళాశాల చైర్మన్ యల్లటూరి రామ కృష్ణరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కూడా విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ వారి విజయానికి

# లంచావతారులు.. దోచుకోవడమే లక్ష్యం

- ఏసీబీకి జంకని అక్రమార్కులు
- అవినీతి అధికారుల్లో కనిపించని మార్పు
- బాధితుల నుంచి ముక్కుపిండి వసూళ్లు
- తనిఖీల్లో వేగం పెంచిన ఆగని అవినీతి

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నా లంచావతారుల్లో మార్పు రావడం లేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి దందా సాగుతుంది. ఒక మాటలో చెప్పాలంటే అవినీతి రాజ్యమేలుతుంది. ఎక్కడికక్కడ ఆయా శాఖల్లోని కొందరు అధికారులు అందిన కాడికి దోచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. బాధితులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. ఏ శాఖకు ఏ పని కోసం వెళ్లినా పైసలివ్వనిదే ఫైల్ కదలడం లేదు. న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసులు కొందరు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఏసీబీ అధికారులకు పట్టుబడటం కూడా విమర్శలకు తావిస్తుంది. ఏసీబీ ఇటీవల ఆకస్మిక తనిఖీల వేగం పెంచినా ఉమ్మడి జిల్లాలోని అవినీతి అధికారుల్లో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవినీతి అక్రమాలు బరితెగించడం విస్మయాన్ని కలిగిస్తుంది. ఉమ్మడి జిల్లాల్లో కొన్ని నెలలుగా జరిగిన ఏసీబీ దాడుల్లో పలు శాఖల అధికారులు, ఉద్యోగులు పట్టుబడిన మిగతా ఉద్యోగులు, అధికారుల్లో ఎలాంటి పరివర్తన రావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో పైసలివ్వనిదే పని జరగడం లేదన్న ప్రచారం జోరందుకుంది. రెవెన్యూ, స్టాంపు అండ్ రిజిస్ట్రేషన్, ట్రెజరీ, ఆర్టీఏ, పోలీసు, ఎక్సైజ్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమ శాఖ ఐసీడీఎస్ శాఖల్లో అవినీతి రాజ్యంమేలుతుందన్న అపవాదను మూటకట్టుకుంటున్నారు. కొందరు అధికారులు సిబ్బంది విచ్చలవిడిగా దోచుకోవడంతో పాటు ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న విమర్శలు ఉన్నాయి. గతంలో ఆశించిన స్థాయిలో ఏసీబీఅధికారుల తనిఖీలు లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు, అవినీతికి పాల్పడే వారు కొన్ని నెలలుగా ఏసీబీ అధికారులు దాడులు విస్తృతం చేయడంతో అక్రమార్కుల వ్యవహారం బట్టబలవుతుంది. పలు శాఖల్లోని కొందరు అధికారులు, సిబ్బంది చేతి వాటం ప్రదర్శించి ఏసీబీకి పట్టుబడిన అవినీతి అధికారుల్లో మాత్రం ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. చివరకు ఎంతో కొంత సమర్పిస్తే తప్ప పనిచేయడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు.ఏసీబీ అధికారులు తమదృష్టికి వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తారన్న ప్రచారం లేకపోలేదు. బాధితులు వెళ్లి వారిని సంప్రది స్తేనే వస్తారా లేదంటే ఉదాసీనంగా వ్యవహరించి గాలికివదిలేస్తారా అన్న అభిప్రాయం అనేది మందిలోఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏసీబీ అధికారులు ఇటీవల ఎక్కువగా తనిఖీలు చేస్తున్నారు. పలు ప్రభుత్వ శాఖల్లోని అవినీతిఅధికారులు,సిబ్బందిలోభయాందోళన మొదలైంది.



# పేదల వైద్యం,ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి: కొండపి సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పనులు పరిశీలించిన మంత్రి డిఎస్ బీవీ స్వామి

**కొండపి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

పేదల వైద్యం, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కొండపి సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు బుధవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు సూచించారు, త్వర గా పనులు పూర్తిచేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పేదల వైద్యం, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.వైసీపీ హయాంలో ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. నేడు పేద ప్రజలకు అన్ని విధాలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని మంత్రి డోలా స్వామి తెలిపారు.



## లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**ఉలవపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ఐఎఫ్టియు కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ మోహన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల నాయకులు రవి, సిహెచ్ వేణు, సిహెచ్ హరి, అఖిలభారత రైతు కూలీ సం ఘం నాయకులు ఆశీర్వాదం పాల్గొన్నారు.



## ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమి

**కొత్తపట్నం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తపట్నం నందు ప్రభుత్వ భూమి దర్జాగా ఆక్రమించుకొని చుట్టూ హద్దురాళ్ళు వేసిన సంఘటన ఇటీవల జరిగింది. అలాంటి ఆక్రమణలు రెవెన్యూ పంచాయతీ అధికారులకు కనబడవు కారణం ఏమిటంటే వాళ్ల జేబులు నిండా డబ్బులు నింపుతున్నారు కాబట్టి వారు దర్జాగా ఆక్రమించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే సర్వే నెంబర్ 1428/బి లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఉంది దానికి ప్రక్కన దక్షిణం వైపు సుమారు నాలుగు సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది దీనిపై మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారుల్ని సమాచారం అడగగా అది మా పరిధిలో లేదు గ్రామకంఠం కావున పంచాయత్ అధికారులు చూసుకోవాలని చెబుతున్నారు. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులని ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారే తప్ప ఆ భూమిలోనికి నేటికీ ఒక్క అధికారి కూడా వెళ్లకపోవడం తో ప్రజలు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికైనా మండల తాసిల్దార్ చర్య తీసుకుని అలాంటి భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆ వైపుగా గ్రామ సహాయకులు గాని గ్రామ కార్యదర్శి గాని గ్రామరెవిన్యూ అధికారి గాని వెళ్లకపోవడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మాత్రం ఇలాంటి ప్రశ్నలు మాకు ఏమీ కొత్త కాదని మాకు కావాల్సింది డబ్బులు అని అంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



## రెవెన్యూ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి:జేసి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, రెవెన్యూ అధికారుల ను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి, ముండ్లమూరు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమై పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పురోగతి, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, 22ఏ కేసులు, జీరో ఖాతాలు, రీ సర్వే, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్ తదితర అంశాలపై అంశాల వారీగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరం నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్ ను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను త్వరగ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ముండ్లమూరు తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, వి ఆర్ ఓ.లు, పాల్గొన్నారు.



## బాధిత మహిళలకు ఉచిత న్యాయ సేవలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

బాధిత మహిళలకు సఖీ వన్ స్టాప్ సెంటర్ రూపంలో అందించే వైద్య, పోలీస్, కౌన్సిలింగ్, వసతి మరియు న్యాయ సేవలను ఉచితంగా పొంది తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీ షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఈరోజు బుధవారం 8. 4. 26 తేదీన ఒంగోలు పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను న్యాయమూర్తి సందర్శించి అక్కడ ఉన్న బాధిత మహిళలను పరామర్శించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు అందించే ఉచిత న్యాయ సహాయము, ఉచిత న్యాయవాది నియామకం గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ప్రతి మహిళ శారీరకంగా నువ్వు మరియు మానసికంగాను ఆరోగ్యంగా ఉండడం వలన కుటుంబము సమాజం కూడా ప్రగతి సాధిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అక్కడ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకరాలు జ్యోతి సుప్రియ ఏ.ఎస్.ఐ వేమా గౌతమి ఐ.సి.డి.ఎస్ సిబ్బంది బి రత్న ప్రసాద్, అనిత, లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం న్యాయమూర్తి రామ్ నగర్ లో గల బాలసదన్ మరియు శిశుగృహాను పరిశీలించి అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతి మరియు భోజన సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ బి రత్నప్రసాద్, శ్రీలక్ష్మి, అనిత ప్రమీల పాల్గొన్నారు.



## జి రాంజీ చట్టాన్ని రద్దుచేయాలని జరుగుతున్న పాదయాత్రను విజయవంతం చేయండి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి రామ్ జి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని ఏపీ మహిళా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. కొత్తపట్నం మండలంలోని రంగాయపాలెం గ్రామంలో పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ను ఏపీ మహిళా సమాచార నాయకులు ఉపాధి కూలీలతో కలిసి బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి కే యం యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం విజయ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందని,దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేనటువంటి వి బి జి రామ్ జి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో పనులు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అధికారాన్ని మొత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా 10 మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించేది అని, నేడు రాష్ట్ర ప్రభుత్వం 40 భరించాల్సి రావటంతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు ఎత్తేసే ప్రమాదం ఉందని తెలిపారు. అలాంటి పథకాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రకు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 12వ తేదీ బండ్లపల్లి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభను కార్మికులు కర్షకులు శ్రామికులు ప్రజలు వేలాదిమందిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షులు సుదర్శి రావమ్మ మాట్లాడుతూ కాస్తో కూస్తో పేదల పొట్ట నింపుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా సిపిఐ చేస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు.



## డ్రగ్స్ గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దాం

- ఒంగోలులో డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ ఫోరం జీపు యాత్ర

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు విద్యార్థులు యువకులు ప్రజలు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య. ఐద్వ జిల్లా కార్యదర్శి కే రమాదేవి. బాలల సంఘం డ్రగ్స్ ఫోరం నాయకుడు సిహెచ్ వినోద్ లు అన్నారు.బుధవారం డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ ఫోరం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ. ఐద్వా. పిఎన్ఎమ్. జీప్ జాత ఒంగోలు కి వచ్చిన సందర్భంగా పట్టణంలో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజాన్ని వేధిస్తున్న అత్యంత ప్రమాదకర సమస్యలో గంజాయి మరియు మాదక ద్రవ్యాల వేసనం ప్రధానంగా మారింది. గంజాయికి అలవాటు పడిన మైకంలో చిన్నపిల్లలపై హత్యాచారాలు పెరిగిపోయాయని. ప్రకాశం జిల్లాలో ఏకంగా గంజాయి తోటలోనే పండిస్తూ అరెస్ట్ అయిన దాకలు కూడా ఉన్నాయన్నారు.రాష్ట్రంలో గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని. దీనిని నివారించాల్సిన ప్రజాప్రతినిధులే గంజాయి తీసుకుంటూ పట్టుబడుతున్నారన్నారు. గంజాయి మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు చిన్న పిల్లలు యువకులు జాగ్రత్తగా ఉండాలని వాటికి దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం చేస్తున్న జీపు యాత్రలో ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకి గంజాయికి దూరంగా ఉండాలని చాక్లెట్లు బిస్కెట్లు రూపంలో గంజాయి ముఖాలు వాళ్ళ వ్యాపారం కోసం యువకుల్ని నాశనం చేస్తున్నారని. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డి వై ఎఫ్ ఐ, సిఐటియు నాయకులు విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



6_6.qxd 4/9/2026 12:18 AM Page 1



## ఉపాధి పనులు పరిశీలించిన డీడీవో సువార్తమ్మ



**సంతనూతలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో బుధవారం నాడు జరుగుతున్న ఉపాధి పనులను ఒంగోలు డివిజన్ డీడీవో సువార్తమ్మ పరిశీలించారు. టార్గెట్ ప్రకారం పనులు నిర్వహించి ఉపాధి కూలీలు అందరూ పనులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డీడీవో సువార్తమ్మ, ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, అరుణ కుమారిలు మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఈసీ ఈశ్వరి, పంచాయతీ అభివృద్ధి అధికారి ఆవులయ్య, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవర్ నిర్వహణ




**మార్టూరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త**
రాష్ట్ర యుటీఎఫ్‌శాఖ పిలుపు మేరకు మార్టూరు మండలశాఖ కార్యవర్గం ప్రభుత్వ బడిని కాపాడుకుందాం పేరిట బొల్లాపల్లి గ్రామంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి గ్రామస్తులను, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న ఉచిత సౌకర్యాల ప్రాముఖ్యతను , ఉన్నత విద్యావంతులై శిక్షణ పొందిన టీచర్ల యొక్క విద్యాబోధన ప్రాముఖ్యతను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంఈఓ ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్‌తో పాటు మార్టూరు మండల యూటీఎఫ్ శాఖ అధ్యక్షులు ఏ.చార్లీ బెంజిమెన్, కే.లక్ష్మీ కాంత్, ఆర్.యల్లమందయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు కందిమల్ల రవి, శ్రీనివాసరావు, ఆదినారాయణ, ఎస్‌కే జానీ భాష, ఆలపాటి సురేష్, ఈశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంజన్ మృతికి ఎంఈఓ నివాళి



**మార్టూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
మండలంలోని రాజుపాలెం జేవీఎన్‌ఏఏ ఎయిడెడ్ పాఠశాల నందు పని చేసిన శ్రీ బండి నిరంజన్ గత రాత్రి అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సిబ్బంది, సీఆర్పీ జి.రమేష్ పాల్గొన్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా.. కూలీల ముగ్గురికి తీవ్ర గాయాలు

### - పలువురికి స్వల్ప గాయాలు





**కొనకనమిట్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
565 జాతీయ రహదారిలోని చిన్నారికట్ల జంక్షన్ సమీపంలో కూలీలతో వెళ్తున్న ఆటో బుధవారం అదుపు తప్పి బోల్తా పడటంతో కూలీల ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, మరి కొంత మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. పెద్దారికట్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు రోజు లాగే బుధవారం మిర్చి కోతలకు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలోని చిన్నారికట్ల జంక్షన్ దాటి దొనకొండ వైపు రోడ్డులో వెళ్తుండగా ఒక్క సారిగా పొలాల్లో గుండా అడవి పందులు గుంపు రావటంతో వాటిని తప్పించే క్రమంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. అందులో ఉన్న 15 మంది వ్యవసాయ కూలీలు చెల్లా చెదురుగా జాతీయ రహదారిలో పడిపోయి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వెనుక నుండి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని క్షతగాత్రులు వాపోయారు. ఒక్కసారిగా అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తీవ్ర గాయాలైన కొంత మంది నొప్పులకు తాల లేక బాధతో కన్నీరు మున్నీరుగా విలపించారు. అందరూ వ్యవసాయ కూలీలే. రెక్కాడితే గాని డొక్క నిండని ఆ కూలీ కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. దార్ల చెన్నమ్మకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. నరసమ్మకు, కనమాల కొండమ్మలకు చేతులు విరిగాయి. సమాచారం తెలుసుకున్న 108 వాహన సిబ్బంది క్షతగాత్రులను రెండు సార్లు పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దార్ల చెన్నమ్మ, నరసమ్మ, కనమాల కొండమ్మలను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారని బంధువులు తెలిపారు. పలువురికి స్వల్ప గాయాలు కావటంతో పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కొనకనమిట్ల ఎస్సై బి.శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యర్రగొండపాలెం ముద్ర హైస్కూల్‌లో ఘనంగా వీడ్కోలు వేడుక





**యర్రగొండపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణ పరిదిలో భాగా పేరు మోసిన వినుకొండ రోడ్డు నందు గల ముద్ర హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల వీడ్కోలు వేడుకలు వైభవంగా జరిగాయి. పాఠశాల యాజమాన్యం, ఇతర విద్యార్థులు ఇటీవలే పరీక్షలు పూర్తి చేసిన 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. డైరక్టర్ సెనగ నాగార్జునరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ప్రముఖ వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నె రవీంద్ర, మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు ముద్ర హైస్కూల్ కరస్పాండెంట్ శనగ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ముందుగా అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భం గా విద్యాశాఖాధికారి ఆంజనేయులు ప్రసంగిస్తూ విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో వారు సాధించిన విజయాలు, ఎదుగుదలపై గర్విస్తూ వారి వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. వీడ్కోలు సందర్భంగా విద్యార్థుల ఆట పాటలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అవార్డులు, సర్టిఫికేట్లు,ప్రముఖ వైద్యులు మన్నెరవీంద్ర, శెనగ సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రవికుమార్, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ ఆశయాలను మనుధర్మానికి తాకట్టు తగదు

### - తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్



**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
ఏబీసీ వర్గీకరణ సాధించేందుకునేందుకు ఏర్పడిన ఎంఆర్‌పీఎస్ ఆశయాలను మనుధర్మానికి తాకట్టు పెట్టడం సరైన పద్దతి కాదని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ పేర్కొన్నారు. ఎంఆర్‌పీఎస్ ఉద్యమ పురిటిగడ్డ అయిన నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి బుధవారం ఆయన కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు గరటయ్య అధ్యక్షతన జరిగిన సభలో ప్రీతమ్ మాట్లాడుతూ ఈదుమూడిలో ప్రారంబమైన ఎంఆర్‌పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలు పాటు సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాదించుకొని దేశ వ్యాప్తంగా ఈదుమూడి గ్రామం చరిత్రలో నిలిచి పోయిందన్నారు. అటువంటి ఉద్యమం ద్వార ఏదిగిన స్వార్ద నాయకుడు బీజేపీ మాయలో పడి ఉద్యమాన్ని ఆ ఆశయాలను మనుధర్మానికి తాకట్టు పెట్టడంతో పాటు, ఈదుమూడి ఏమన్న ఎంఆర్‌పీఎస్ ఉద్యమానికి రక్షణ కవచమా అని మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాజ్యాధికారం ఉద్యమించాల్సి న తరుణంలో ఆ స్వార్ధ పర నాయకుడు ఈ విధంగా వ్యవహారించడం సరైన పద్దతి కాదన్నారు. ఏ ఉద్యమ ఆశయాలను మనుధర్మానికి తాకట్టు పెట్టారో దానికి వ్యతిరేకంగా ఈదుమూడినుండే ఉద్యమం ప్రారంబించి దేశ నలుమూలాలు వాటి చెపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు బ్రహ్మయ్య మాదిగ, మానికొండ శ్రీధర్, ప్రశాంత్, కొమ్మూరి సుధాకర్, సైమన్, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పామూరు సీఐ వినోద్‌కుమార్‌ను కలిసిన యాదాల




**పామూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
పామూరు నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్‌ను యువనేత టీడీపీ నాయకులు యాదాల సాయి కిరణ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పామూరు మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరువ చూపాలని కోరారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య జఠిలమవుతుందని ఆక్రమణదారులు అత్యుత్సాహం తో పరిధిని దాటి ముందుకు వస్తూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న కదిరి బ్రదర్స్



**సీఎస్‌పురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
కాకినాడ పట్టణానికి చెందిన సుంకర రంగయ్య కుమారుడు శ్రీనివాసరావు కుమార్తె మనోజ్ఞ, చక్రిల వివాహ రిసెప్షన్ వేడుక మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్ కేవీ ప్రకాశ్‌రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, వరికుంటపాడు మండల మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, కదిరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులోని ఆరోహవనం హైడ్రోపోనిక్ యూనిట్‌ను సందర్శించిన విద్యార్థులు



**సీఎస్‌పురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
కూరగాయలు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి సాంకేతికత అనే కోర్సులో భాగంగా సీఎస్‌పురంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బీఎస్సీ(ఆనర్స్) వ్యవసాయ విద్యార్థు లబృందం, తమ ప్రాక్టికల్ అనుభవంలో భాగంగా నెల్లూరులోని ఆరోహవనం హైడ్రోపోనిక్ యూనిట్‌ను బుధవారం సందర్శించింది. ఈ సందర్శనలో భాగంగా యూనిట్ నిపుణులు డాక్టర్ బసవరాజు, వ్యవస్థాపకులైన శ్రీ సాయి కిరణ్, శ్రీ మహేష్, శ్రీశ్రీ రామ్‌లతో కలిసి పాలకూర పాలక్, రెడ్ లెట్యూస్, లోలోబియోండా లెట్యూస్, పాక్ చోయ్ వంటి ఆకు కూరల సాగు కోసం ఉపయోగించే న్యూట్రియెంట్ ఫిల్మ్ టెక్నిక్(ఎన్‌ఈటీ), వర్టికల్ టవర్ సిస్టమ్స్‌తో సహా అధునాతన హైడ్రోపోనిక్ పద్ధతులను వివరించారు. గ్రో బ్యాగ్స్‌లో కోకోపీట్ ఆధారిత మట్టిలేని సాగు పద్ధతిని ఉపయోగించి ఇంగ్లీష్ దోసకాయ సాగును ప్రదర్శించారు. ఈ సందర్శన, ప్రోట్రే నింపడం, విత్తనాలు నాటడం వంటి నర్సరీ నిర్వహణ పద్ధతులలో విలువైన ప్రత్యక్ష అనుభవాన్ని అందించింది. తద్వారా ఆధునిక, నీటి పొదుపు, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై విద్యార్థుల అవగాహనను మెరుగుపరిచిందని అన్నారు.

## లింగసముద్రం మండలం పంచాయతీల ప్రత్యేక అధికారుల నియామకం



**లింగసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
లింగసముద్రం మండలం 16 పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు తెలియజేశారు. లింగసముద్రం, వీఆర్‌కోట, ముత్యాలపాడు పంచాయతీలకు అగ్రికల్చర్ ఆఫీసర్ కే.శ్రీనివాసులను ప్రత్యేక అధికారిగానియమించారు. గంగపాలెం, విశ్వనాథపురం, అంగిరేకుల పాడు, మాలకొండరాయునిపాలెం, అన్నెబోయినపల్లె పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో కే.శ్రీనివాసరావు, మేదరమెట్ల, పెంట్రాల, ఆర్‌ఆర్‌పాలెం పంచాయతీలకు ఎంఈఓ-1 కే.మాల్యాద్రిని, మొగిలిచర్ల, తిమ్మారెడ్డిపాలెం పంచాయతీలకు ఎంఈఓ-2 ఎంవీ శివకుమార్‌ను, చిన్నపవని, పెద్దపవని, యర్రారెడ్డిపాలెం పంచాయతీలకు ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించాలి

### - ప్రత్యేకాధికారి సన్మాన కార్యక్రమంలో ఎస్‌టీఆర్



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
మండలంలోని హనుమంతాపురం, ఉమ్మనపల్లి పంచాయతీలలో నూతన ప్రత్యేకాధికారిగా విద్యాశాఖ అధికారిగా పని చేస్తున్న గుర్రం పెద్దిరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి, ఎంఈఓ-2 ఎస్.రమణయ్య, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, ఉమ్మనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మువ్వా రంగ సాయి యాదవ్ పాల్గొని ప్రత్యేకాధికారి గుర్రం పెద్దిరాజుని దుశ్శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించాలని కోరారు. తదుపరి గుర్రం పెద్దిరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారంతో పని చేస్తానని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలతో సమన్వయం సాధిస్తూ పారదర్శకంగా పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నాగురి కోటయ్య, మండల యూనిట్ ఇన్‌చార్జి దేవిరెడ్డి రాజారామిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, సానికొమ్ము రమణారెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, యలనాటి ప్రభుదాసు, ఎప్‌ఏ మురళి, స్వర్ణ గ్రామ కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజారు ఏర్పాటుకు స్థల పరిశీలన



**సింగరాయకొండ, ఏప్రిల్ 8,ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ యర్డులో బుధవారం సాధారణ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఏఎంసీ చైర్మన్ కర్ణా తిరుపతమ్మ కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాలవీరంజనేయ స్వామి చొరవతో మూలగుంటపాడు గ్రామంలో మంజూరైన రైతు బజారు స్థలాన్ని ఏఎంసి కమిటీ సభ్యులు, అధికారులు పరిశీలించారు. రైతు బజారు ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్‌శాఖ ఏడి ఎం.వరలక్ష్మి, ఏఈ వెంకటేశ్వర్లు, కార్యదర్శి జి.వి. రవికుమార్, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**సింగరాయకొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
విద్యార్థులు, యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కె. రమాదేవి పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ జనచైతన్య జీపు యాత్ర బుధవారం సింగరాయకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వ్యసనం సమాజానికి తీవ్ర ముప్పుగా మారిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు తమ పరిసరాల్లో మత్తు పదార్థాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు బాధ్యత వహించాల్సి న కొందరు ప్రజాప్రతినిధులే వాటిలో చిక్కుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే.వి. పిచ్చయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి, సిహెచ్ వినోద్, ఆకాష్, ప్రశాంత్, విజయ్, సుజాత, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచాలి



**సింగరాయకొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించి ఊరి బడిని కాపాడాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై గ్రామ ప్రజలను కోరారు. యుటిఎఫ్ సింగరాయకొండ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం బాలయోగినగర్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చేరికల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత మధ్యాహ్న భోజనంతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫారాలు, బూట్లు, సాక్సులు, బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ సౌకర్యం కల్పించి, నైతిక విలువలు, క్రమశిక్షణపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు ద్వారా విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేస్తూ ప్రతి నెల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రభుత్వ వైద్యుల ద్వారా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు ఎల్ శ్రీనివాసరావు, జె.ప్రభాకర్‌రావు, నరేంద్రకుమార్, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కోటపాటి నారాయణ, ఆనాల హిమబిందు, మారుతి దేవి, ఎస్ఎంసి చైర్మన్ బి మహేష్, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## నీటి భద్రతపై శిక్షణా కార్యక్రమం



**పొన్నలూరు ,ఏప్రిల్ 8,ప్రభాతవార్త**
జల ధార జల హారతికార్యక్రమంలో భాగంగా నీటి భద్రత సాగు నీటి సంఘాల భాధ్యత అనే అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జిల్లా ఇరిగేషన్ ఎస్.ఇ జి.వరలక్ష్మి మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఇందులో భాగంగా పొన్నలూరు చెరువును పరిశీలించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో చేపట్టవలసిన పనులను ఏ విధంగా గుర్తించాలి, ఏ విధంగా పూర్తి చేయాలి అనే వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్క్రమలో ఇరిగేషన్ ఏఈ రవి, ఏ ఈ ఈ ప్రదీప్, పిఆర్. ఏఈ సి హెచ్. కోటేశ్వరరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ ఎన్ .మహేంద్ర రెడ్డి , ఏపీవో సుధాకర్, పొన్నలూరు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, జెడ్.మేకపాడు నీటి సంఘం అధ్యక్షులు సన్నమూరి నరసింహం, పొన్నలూరు మండలం పీడీఓలు, ఈసీ లు ,టీ ఏ లు ,అగ్రికల్చరల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నిడమానూరు గ్రామంలో ఎడ్ల పందాలు నిర్వహణ

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
ఈ నెల 14వ తేదీ భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని బి.నిడమానూరు గ్రామంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలను, గ్రామ టైరు బండ్ల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బముమతి రూ.15వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు, ఐదవ బహుమతి రూ.7వేలు నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎడ్ల పందాలు ఈనెల 14వ తేదీ ఉదయం 7గంటలకు బి.నిడమానూరు గ్రామంలో ప్రారంభం అవుతాయన్నారు. కావున ఈ పోటీలలో పాల్గొనే ఆశావాహులు తమ పేర్లను రూ.500 ఎంట్రీ రుసుము చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలన్నారు. కమిటీ నిర్వాహకులు కసుకుర్తి సుబ్బారావు సెల్ 886960837, ఊదరగుడి సింగయ్య 9063798813, ఊదరగుడి అనిల్ 7036971810, కనపర్తి శ్రీనివాసరావు 9849194790 అనే వారిని సంప్రదించాలన్నారు.

## ఉపాధి పనులపై కూలీలకు అవగాహన



**సంతనూతలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో బుధవారం నాడు ఉపాధి పనులపై ఉపాధి కూలీలకు ఎంపీడీవో డి.సురేష్‌బాబు అవగాహన కల్పించారు. మైనంపాడులోని ఎంఐ ట్యాంకులో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో సురేష్ బాబు పరిశీలించారు. ఉపాధి కూలీలు ప్రతి రోజు పనులకు రావాలని ఆయన సూచించారు. ప్రతి రోజు టార్గెట్ ప్రకారం ఉపాధి పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి వనరులను పరిశీలించిన డీడీఓ సువార్తమ్మ బృందం



**సంతనూతలపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు సంతనూతలపాడులో జల సురక్షమిషన్‌లో భాగంగా తాగునీటి వనరులను బుధవారం నాడు ఒంగోలు డివిజన్ డీడీవో సీహెచ్ సువార్తమ్మతో కూడిన బృందం పరిశీలించారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు పరిశీలించి ట్యాంకు క్లీనింగ్ శుభ్రంగా చేయాలని డీడీవో సువార్తమ్మ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు గ్రామంలో పైపులైన్ లీకేజీలను ఉదయం, సాయంత్రం, గమనించి చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లీకేజీపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా 24/7 సిబ్బంది ఎలెర్ట్‌గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.సురేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవోలు యు.అరుణ కుమారి, పి.రవికుమార్‌లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.మధుసూదన్‌రావు, సంతనూతలపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వై.శికామణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టు హరిబాబుకు మాతృ వియోగం



**ముండ్లమూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
దర్శి నేటి సూర్య దినపత్రిక ఆర్సీ ఇన్‌చార్జిగా పని చేస్తున్న కొర్రపాటి హరిబాబుకు బుధవారం మాతృవియోగం జరిగింది. ముండ్లమూరు మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన కొర్రపాటి రమాదేవి(64) మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న దర్శి, ముండ్లమూరు పత్రిక విలేకర్లు రమాదేవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా జర్నలిస్టులు బ్రహ్మం, ప్రసాద్, నాగేశ్వరరావులు, హరిబాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## డ్రగ్స్ గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దాం

### - డీవైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ ఫార్మ్ ఆధ్వర్యంలో జన చైతన్య జీపు యాత్ర

### - డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య




**ఒంగోలు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
విద్యార్థులు, యువకులు ప్రజలు గంజాయి డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.రమాదేవి బాలల సంఘం డ్రగ్స్ ఫోరం నాయకుడు సీమెచ్ వినోద్‌లు అన్నారు. బుధవారం డీవైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ ఫోరం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, పీఎన్ఎం జీపు జాత ఒంగోలు కి వచ్చిన సందర్భంగా పట్టణంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజాన్ని వేధిస్తున్న అత్యంత ప్రమాదకర సమస్యలో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యసనం ప్రధానంగా మారిందన్నారు. గంజాయికి అలవాటు పడిన మైకంలో చిన్న పిల్లలపై హత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ప్రకాశం జిల్లాలో ఏకంగా గంజాయి తోటలనే పండిస్తూ అరెస్టు అయిన దాఖలాలు కూడా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని, దీనిని నివారించాల్సి న ప్రజా ప్రతినిదులే గంజాయి తీసుకుంటూ పట్టుబడుతున్నారన్నారు. గంజాయి మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు చిన్న పిల్లలు యువకులు జాగ్రత్తగా ఉండాలని వాటికి దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మూలించడం కోసం చేస్తున్న జీపు యాత్రలో ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకి గంజాయికి దూరంగా ఉండాలని చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో గంజాయి మూకలు వారి వ్యాపారం కోసం యువకుల్ని నాశనంచేస్తున్నారని, పట్టించుకోవాల్సి న ప్రజా ప్రతినిదులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి, పీఎన్ఎం జిల్లా నాయకురాలు సుజాత, డీవైఎఫ్ఐ నాయకులు నవీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, ప్రశాంత్, ఐద్వా నాయకులు టి.విజయమ్మ, దివ్య, సంతోషమ్మ, సీఐటీయునాయకులు తంగిరాలమహేష్, తమ్మిశ్రీను, టి.శ్రీనివాసరావు, జి.నరసింహ, డీవైఎఫ్ఐ నాయకుడు సీహెచ్ మోహన్, టి.సురేష్, ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శాశ్వత నిర్మాణాల దిశగా మరుభూమి

### - చోద్యం చూస్తున్న అధికారులు



**వేటపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
వేటపాలెం రెవెన్యూ గ్రామ సర్వే నెంబర్ 132/1లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మార్చి 14వ తేదీన కొందరుఆక్రమణదారులు వేటపాలెం సర్వే నంబర్ 132/1 స్మశానం నందు కర్రలతో పాకలు వేసి ఆక్రమించడానికి ప్రయత్నించారు. వివరాలు తెలుసుకుని తహసీల్దార్ పంచాయతీ వారిని పిలిపించి పోలీసు వారి సహకారంతో ఆక్రమణదారులకు నచ్చచెప్పి పాకలు తొలగించడానికి ప్రయత్నించగా ఒక వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో చేసేదేమి లేక అధికారులు వెనుతిరిగారు. తరువాత ఆక్రమణదారులను పిలిపించి స్మశానంను ఆక్రమించడం సరికాదని స్వచ్ఛందంగా గుడారాలను తొలగించాలని సూచించినప్పటికి అధికారుల మాటలను పెడచెవిన పెట్టారు. ఇప్పటి వరకు కర్రలు పాతి చీరలతో డేరాలు కట్టిన కట్టడాలు ప్రస్తుతం శాశ్వత నిర్మాణాల దిశగా అడుగులు వేస్తున్నాయి. స్మశానంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టే నిమిత్తం ఆక్రమణదారులు సిమెంటు రాళ్లను, స్తంభాలను ఆక్రమిత భూమికి తరలించడం స్థానికంగా కలకలం రేపింది. ప్రభుత్వానికి చెందిన స్మశాన భూమిని ఆక్రమిస్తుంటే పంచాయతీ, రెవెన్యూ అదికారులు చోద్యం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిగా ఉన్న స్మశానం నందు అధికారులు ప్రభుత్వ భూమి అని సూచించే బోర్డును ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోకుంటే ఆక్రమణల పర్వం పునరావృతం అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంను స్తానికులు అధికారులకు చేరవేస్తున్నప్పటికి అధికారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడం గమనార్హం. ఇప్పటికైన సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని స్మశాన భూమిలో ఆక్రమణలు తొలగించి మరుభూమిని రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

mrk-7_mrk-7.qxd 4/9/2026 12:20 AM Page 1



# భక్తి నినాదాలతో మార్మోగిన మాడవీధులు

## - పొన్న వాహనంపై చెన్నకేశవుని వైభవోత్సవం







**మార్కాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

చారిత్రక ప్రాధాన్యత కలిగిన మార్కాపురంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున స్వామివారు పొన్న వాహనంపై విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పుష్పాలంకరణలతో అద్భుతంగా సింగారించిన స్వామివారు నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా గోవిందా.. గోవిందా.. నినాదాలతో మాడవీధులు మార్మోగిపోగా, భక్తులు అపార భక్తి భావంతో స్వామివారిని దర్శించుకున్నారు. మార్కాపురం పట్టణం సహా పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పొన్న వాహన సేవను తిలకించారు. వాహన ఊరేగింపులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ వేషధారణలు, నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. విద్యుద్దీపాలతో మెరిసిపోయిన ఆలయ ప్రాంగణం ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ వివిధ వాహనాలపై స్వామివారు నగరోత్సవంగా విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం జరగనున్న రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. అదేవిధంగా భక్తులకు మరింత సౌకర్యంగా ఉండేలా త్వరలో ప్రతి శనివారం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండి మరణించిన వ్యక్తి కుటుంబానికి సహాయం




**యర్రగొండపాలెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన షేక్ కరిముల్ భర్త హబీబ్ భాషా గత నాలుగు సంవత్సరాల క్రితం గొబ్బురు దగ్గర జరిగిన ఓ ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేసిన హబీబ్ కుటుంబానికి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిఎరిక్షన్‌బాబు చొరువతో ముఖ్య మంత్రిని కలిసి లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందేలా చేయడం తెలిసిందే. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎరిక్షన్‌బాబు పాల్గొని ఆ చెక్కుని మృతుని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, మల్లిఖార్జున, వేగినాటి శ్రీను, నియోజకవర్గ మైనార్టీ విభాగపు నాయకులు షేక్ ఇస్మాయిల్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) మార్కాపురం మండల శాఖ మరియు తర్లుపాడు మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఈ నెల 12వ తేది ఉదయం 10 గంటలకు వ్యాపరచన పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎర్రయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు మూడవ తరగతి నుండి 9వ తరగతి వరకు మూడు స్థాయిలలో ఉంటాయన్నారు. సబ్ జూనియర్స్ 3 నుంచి 5 తరగతులు, జూనియర్ 6 నుంచి 7 తరగతులు, సీనియర్స్ 8 నుంచి 9 తరగతుల వారికి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి ప్రతి విభాగంలోనూ ప్రథమ బహుమతి రూ.1116/-లు, ద్వితీయ బహుమతి రూ.716/-లు, తృతీయ బహుమతి రూ.516/-లు అంబేద్కర్ జయంతి నాడు స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరుగు మహోత్సవములో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులచే బహుమతులు అందజేయబడునన్నారు. కావున ఆసక్తిగల పాఠశాల విద్యార్థులు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు క్రింద తెలియపరిచిన వారి వద్ద పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. మండల శాఖ అధ్యక్షులు అక్కల నారాయణ ఫోన్ నెం.9502362575, తర్లపాడు మండల శాఖ అధ్యక్షులు కసెట్టి జగన్ బాబు ఫోన్ నెం.9885021929,మండలశాఖ ప్రధాన కార్యదర్శి తూంపాటి వెంకటరమణ ఫోన్ నెం.9676056356, బొప్పరాజు శివప్రసాద్ ఫోన్ నెం.8501938929, వై రంగస్వామి రెడ్డి ఫోన్ నెం.8185010221 లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఎర్రయ్య కోరారు.

# యువకుడు ఆత్మహత్య



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ఫ్యాన్‌కు ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మార్కాపురం పట్టణంలోని ఇండో ఫ్యాక్టరీ వెనుక, చక్రపాణి బజార్ నందు నివాసముంటున్న మల్లికార్జున్‌రెడ్డి అనే యువకుడు తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పట్టణ ఎస్సై సైదుబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సాలిపేటలో రూ.28కోట్లతో 'జెట్టి' నిర్మాణం

## - మత్స్యకారులకు బహుళ ప్రయోజనాలు - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ మూర్తింపేట గ్రామం వద్ద మత్స్యకారుల సౌకర్యార్థం బుధవారం 'జెట్టి' నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు 4.69 ఎకరాల్లో సుమారు రూ. 28 కోట్లతో నిర్మించు ఈ జెట్టి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.

సుమారు 328 అడుగుల పొడవు, 16 వెడల్పుతో చేపట్టనున్న ఈ నిర్మాణంతో మత్స్యకారులకు బహుళ ప్రయోజనాలు ఒనగూరతాయన్నారు. ప్రదానంగా పడవలు సముద్రంలోకి రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. ఇందులో పలు కార్యాలయ భవనాలు, చేపల ప్లాట్ ఫారం తదితర మౌళిక వసతులు ఏర్పాటకానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల హామీల్లో బాగంగా రామాయపట్నం పోర్టు భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా ఈ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. దీంతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. భూ నిర్వాసితులకు న్యాయమైన నష్ట పరిహారం అందించడం జరిగిందన్నారు. గత వైసీపీ పాలనలో పునరావాస కాలనీలో వసతులను నిర్వీర్యంచేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో రెండు గ్రామాల్లో అసంపూర్తి పనులన్నీ పూర్తి చేసామన్నారు. కర్లపాలెం లేఅవుట్ విషయంలో కోర్టు కేసులు ఉన్నప్పటికీ ప్రత్యామ్నయంగా కలెక్టర్ ద్వారా సమస్యను పరిష్కరించినట్లు ఇంటూరి వెల్లడించారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు, సంబంధిత మంత్రులు, మారి టైం బోర్డు అధికారుల సహాయసహకారాలు వివరించారు. మత్స్యకారులు కోరిక మేరిక జెట్టి నిర్మాణాన్ని పొడిగించేందుకు కృషి చేస్తానన్నారు. వైసిపి పరిపాలనలో మత్స్యకారుల సౌకర్యాలకు అడ్డుతగులుతున్న 117 జీవోను రద్దుపరచామన్నారు. తాజాగా తమిళనాడు పడవల వలన జరుగుతున్న కష్టనష్టాలపై తీరప్రాంత ఎమ్మెల్యేలు ఈ నెల 9వ తేదీన సమావేశమై దానిపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామాయపట్నం పోర్టుతో పాటు బిపిసిఎల్, ఇండోసోల్, అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు దృష్ట్యా యువతకు శిక్షణ ఇచ్చేందుకు కర్లపాలెం వద్ద త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం కాబోతున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు. వైసీపీ నేతలు ఇంకా విధ్వంసం వైపు ప్రయాణిస్తున్నారని, వారి తీరులో మార్పు కనపడడం లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. ఒకవైపు ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతుంటే, మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి పాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడిని ఖండించారు.

### కర్లపాలెంలో పూజలు :

అనంతరం కర్లపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలోని రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. పనుల నిర్వహణాతీరుతెన్నులు పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ డీఈఈ శివరాం, తహసిల్దార్ బాలకిషోర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, సాలిపేట టిడిపి అధ్యక్షులు వేముల స్వామి, తెదేపా నాయకులు ఆవుల శీను, కర్లపాలెం మాజీ సర్పంచ్ చేపల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# మార్కాపురం వార్త

# ప్రతి ఒక్కరికి జీవిత భీమా అవసరం

## - హెచ్‌డిఎఫ్‌సిలైఫ్ మేనేజర్ వసంత్‌కుమార్



**కందుకూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ తమ జీవితానికి భీమా సౌకర్యం కలిగి ఉండాలని కందుకూరు హెచ్‌డిఎఫ్‌సీ లైఫ్ మేనేజర్ వసంత్‌కుమార్ అన్నారు. తద్వారా తమ కుటుంభసభ్యులకు భద్రత, భరోసా కలుగుతుందన్నారు. బుదవారం ఆయన తన సతీమణితోపాటు ఇతర బ్యాంక్ అధికారులుతో కలిసి బ్యాంకు కార్యాలయంలో నూతన ఆర్థిక సంవత్సరారంభం సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సీ వలన ఒనగూరే అనేక ప్రయోజనాలను వివరించారు. బ్యాంకు నిబందనలమేరకు దీర్ఘకాలంలో లబించే ఆర్థిక ప్రయోజనాలును తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హరీష్ కుమార్ వివిద హోదాల్లో గల బ్యాంక్ ప్రతినిధులు మధుసూదన్‌రావు, రమాదేవి, ఉస్మాన్‌తోపాటు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో చేరిన సభ్యులకు ఒనకూరే ప్రయోజనానలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు భద్రత చేకూరుతుందన్నారు.

## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మల్లెల గోమ్స్

**కనిగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీతను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లెల గోమ్స్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో భాగమైన కనిగిరి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కనిగిరిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో కనిగిరికి ప్రాదాన్యత ఇచ్చి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.



# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు





**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ ఎం. విజయ సునీతను మాజీఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ సిపి ఇంచార్జి శ్రీ అన్నా రాంబాబు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా అభివృద్ధి గురించి పలువిషయాలు చర్చించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే రాంబాబుతో పాటు వైయస్సార్ సిపి రాష్ట్ర సెక్రటరీ, కొండేపి వైయస్సార్ సిపి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్. షంషీర్ అలీ బేగ్, మార్కాపురం మాజీ పురపాలక సంఘ చైర్మన్ బాల మురళికృష్ణ, వైయస్సార్ సిపి మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ సలీం, పలువురు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు సర్పంచ్‌లు చేసిన కృషి ప్రశంసనీయం

## - మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ అన్నా రాంబాబు




**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

గడచిన ఐదేళ్లుగా వ్యయ ప్రయాసలు పడి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సేవకు సర్పంచ్‌లు మరియు వారి కుటుంబ సభ్యులు చేసిన కృషి, త్యాగాలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ అన్నా రాంబాబు కొనియాడారు. సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా మార్కాపురం పట్టణంలోని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొనకనమిట్ల మండల సర్పంచ్ లకు బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పాలన మారినా, ఎన్నో ఒత్తిళ్లు వచ్చినా పార్టీని వీడకుండా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై, నాపై నమ్మకంతో పార్టీకి అండగా నిలిచినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించేందుకు ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా పని చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండలం లోని సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఎడ్ల బల ప్రదర్శన

## - వేలాదిగా తరలివచ్చిన ప్రజలు - ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







**మార్కాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్కాపురంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమం బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ ప్రదర్శన బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వేలాదిగా భక్తులు, రైతులు, పశుపోషకులు తరలి వచ్చి సందడి చేశారు. ఈ పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతి, పశుసంవర్ధక రంగానికి ప్రతీకగా నిలిచే వృషభరాజాముల బలప్రదర్శనలు రైతుల్లో ఉత్సాహాన్ని పెంపొంది స్తాయని తెలిపారు. ఒంగోలు జాతిఎద్దుల ప్రత్యేకత, వాటి శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పశుపోషకులు తమ ఒంగోలు జాతి ఎద్దులతో భారీగా హాజరై పోటీల్లో పాల్గొన్నారు. ఎద్దులు తమ శక్తి, సామర్థ్యాలను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను అలరించాయి. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘన స్పందన లభించింది. ఈ పోటీలను మూడు విభాగాల్లో నిర్వహిస్తున్నారు. ఆరుపండ్ల సైజు విభాగంలో మొదటి బహుమతి రూ.70వేలు, రెండవ బహుమతి రూ.60వేలు, మూడవ బహుమతి రూ.40వేలుగా నిర్ణయించారు. న్యూ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి రూ.90వేలు, రెండవ బహుమతి రూ.70వేలు, మూడవ బహుమతిరూ.50వేలుగాప్రకటించారు. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి రూ.1,20,000, రెండవ బహుమతి రూ.90వేలు, మూడవ బహుమతి రూ.70 వేలుగా నిర్వాహకులు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రత్యేక షీల్డులను డా.కందుల రాజశేఖర్ రెడ్డి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇమ్మడికాశీనాథ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం

## ప్రారంభించిన ఎండీవో

**కందుకూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

వలేటివారిపాలెం వెలుగుకార్యాలయ ఆవరణ లో బుధవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎంపీడీవో వైశంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రీష్మతాపాన్ని అధిగమించెందుకు చల్లివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ చలివేంద్రాన్ని నిర్విఘ్నంగా నిర్వహించాలని సూచించారు. మండల పరిసర ప్రాంతాలనుంచి వివిద పనుల నిమిత్తం కార్యాలయాలకు విచ్చేసే వారికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుకు దోహదపడ్డ అంశాలను వివరించారు.



## చదువులో పునాది పటిష్టంగా ఉంటే భవిష్యత్ స్పష్టంగా ఉంటుంది

### - జిఎఫ్‌ఎల్‌ఎన్ విజేతల తల్లిదండ్రులకు ఘన సన్మానం



**కంభం, ఏప్రిల్ 8 ,ప్రభాతవార్త**

చదువులో పునాది పటిష్టంగా ఉంటే విద్యార్థుల భవిత స్పష్టంగా ఉంటుందని ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా స్థాయిలో జిఎఫ్‌ఎల్‌ఎన్ విజేతలుగా నిలిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సత్తార్, గని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుత్రోత్సాహం తండ్రికి పుత్రుడు జన్మించినపుడె పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగ పుత్రోత్సాహంబు పొందుర సుమతీ! అను సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ, కంభం మండలంలోని పార్క్ వీధి పాఠశాల విద్యార్థి వేదాన్ష్, ఎంఆర్ జంగంగుంట్ల పాఠశాల విద్యార్థులు అంబేద్కర్, రిషిత రెడ్డి ప్రతిభను గుర్తించిన రోజు తల్లిదండ్రులకు నిజమైన పుత్రోత్సాహమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్య లభిస్తుందని, విద్యార్థుల సంఖ్యను పెంచే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎంఈవో2 శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, సమగ్ర విద్యాభివృద్ధికి సమష్టి కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి జిఎఫ్‌ఎల్‌ఎన్ పోటీల్లో విశిష్ఠ ప్రతిభను చూపి, తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు అందరికీ ఆదర్శంగా ఉంటారంటూ వారికి ఆత్మీయ సన్మానం చేశారు. విలువైన బహుమతులను ప్రదానం చేస్తూ, శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య వ్యక్తి విలువను పెంచుతుందన్న నానుడికి ప్రతీకగా తల్లిదండ్రులు సన్మాన కార్యక్రమం స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచివుంటుందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమ విజయానికి పునాది వేసిన తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ పాదాభివందనం చేసి పులకించిపోయారు. ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, మార్గదర్శకం అత్యంత కీలకమని, కుటుంబం-పాఠశాల సమన్వయం ఉంటేనే ఉన్నత ఫలితాలు సాధ్యమవుతాయని ఈ విజయం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. అనంతరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సిఆర్ రావిపాడు పాఠశాల ఉపాధ్యాయుడు కొండలరావు మాట్లాడుతూ బోధనలో కృత్రిమ మేధ సాంకేతికతను వినియోగించడం ద్వారా అభ్యసన సులభతరం చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, సిఆర్పీలు, ఉపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### - విద్యుత్ ఏఈ మణికంఠ

**హనుమంతునిపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

33కేవీ లైన్ మరమ్మత్తులు కారణంగా హాజీపురం దొడ్డిచింతల, సీతారాంపురం, కూటగుండ్ల, దాసల్లపల్లి, ముప్పళ్ళపాడు, రామయపల్లి, వేములపాడు, గాయంవారిపల్లి, హనుమంతపురం, లింగంగుంట్ల గ్రామాలలో నేడు అనగా బుధవారం ఉదయం 8 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున ప్రజలందరూ సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## వెలుగొండ పునరావాస కాలనీల్లో మౌలిక వసతులకు వేగం

### - అధికారులకు కలెక్టర్ విజయ సునీత కఠిన ఆదేశాలు



**మార్కాపురం, ఏప్రిల్ 8,ప్రభాతవార్త**

వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమీపంలోని సుంకేసుల పునరావాస కాలనీతో పాటు ఇడుపూరు, దేవరాజు గట్టు కాలనీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాల సంఖ్య, ప్రస్తుత పరిస్థితులపై వెలుగొండ ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలనీల్లో జంగిల్ క్లియరెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మిగిలి ఉన్న సీసీ రోడ్లను గుర్తించి వెంటనే పనులుప్రారంభించాలని ఆదేశించారు. అలాగే పునరావాసితులకు అందాల్సిన పరిహారం విషయంలో నిరక్ష ్యం చేయకుండా, ప్రభుత్వం నుంచి నిధులు అందిన వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, మార్కాపురం, కంభం ఎస్‌డీసీలు సత్యనారాయణ, వెంకట శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్కేల్ జీవోను ఉపసంహరించుకోవాలి



**రాచర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

పంచాయతీ అభివృద్ధి అధికారుల (గ్రేడ్ 3) పే స్కేల్ తగ్గింపు జీవోను ఉప సంహరించుకోవాలని మండల పంచాయతీ అభివృద్ధి అధికారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డికి వినతి పత్రాన్ని బుధవారం వారు ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 91 ప్రకారం రీ క్యాటగరైజేషన్ పేరుతో పిఎస్ అనే పేరును పిఒగా మార్చి వారి బేసిక్ పే రూ.28,280-రూ.89,720 నిర్ణయించారన్నారు. కాని 6-4-2026న జీవో నెంబర్ 60 ప్రకారం పిఒల (గ్రేడ్ 3) బేసిక్ పే ను రూ.25,220-రూ.80,910గా మార్చి సవరించడం చేశారని తద్వారా పిఒలు ఆర్థికంగా నష్టపోతారన్నారు కాబట్టి తమకు నష్టం కలిగించే ఈ జివోను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ జీవో ఉపసంహరించుకునేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడివో ఐ వెంకటేష్, పిఒలు వి అనిల్ కుమార్, ఏవి సురేష్ గౌడ్, కె శివరామకృష్ణ, టి గణేష్, బి బాలస్వామి, జి ప్రతాపరెడ్డి, వీరగురుడు, శిరీష దేవి, రంగనాయకులు, విష్ణువర్ధనాచారి, వెంకటేశ్వర నాయక్, సరస్వతి దేవి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లపై గర్జించిన ఏఐటీయుసీ

## - మోడీకి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకం

## - కనిగిరి ఏఐటీయూసీ మహాసభలో రవీంద్రనాథ్ ఆగ్రహం










**కనిగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేసేంత వరకు తమ పోరాటం ఆగదని, దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు రాబోయే ఎన్నికల్లో ప్రధానమంత్రి మోడీకి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధమవుతుందని ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ స్పష్టం చేశారు. బుధవారం మార్కాపురం జిల్లా ఏఐటీయూసీ మహాసభ కనిగిరిలో జరిగింది. ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ ఆధ్వర్యంలో జరగగా సీపీఐ సీనియర్ నాయకులు అందే నాసరయ్య ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ కోసం అఖిల భారత కార్మిక సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక నియమావళులు కార్మిక హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శించారు. వందేళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ఈ నియమావళులు ద్వారా బలహీనపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్.చంద్రబాబునాయుడు పరిశ్రమల పేరిట వేల కోట్ల విలువైన భూములను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. పెట్టుబడులపై మాత్రమే దృష్టి పెట్టి కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. లక్ష కోట్లు పెట్టుబడులు వచ్చిన కార్మికులు లేకుండా ఉత్పత్తి సాధ్యమా..? సమాజం కార్మికుల మీదే ఆధారపడి ఉంటుంది. అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం కార్మికులకు సమస్యలు వచ్చినప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మిక శాఖలు క్షీణించడం, కార్మిక కోర్టుల రద్దు, భవిష్య నిధి సమస్యలు, సామాజిక భద్రతా చట్టాల లోపం, కనీస వేతనాల లేమి, పని గంటల పెరుగుదల వంటి అంశాలను ప్రస్తావిస్తూ కార్మికులపై దోపిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్రం వ్యవహారిస్తోందని విమర్శించారు. ఈ పథకాన్ని కనఉపీల చట్టబద్ధమైన హక్కుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం 90 శాతం నిదులు, రాష్ట్రం 10 శాతం వాటా కల్పించడంతో కూలీలకు మెరుగైన ఉపాధి లభించేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం కొత్త విధానాల పేరిట కేంద్ర వాటాను60శాతానికి తగ్గించి, రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతూ పథకాన్ని నీరుగారుస్తోందని మండిపడ్డారు. దీని వల్ల కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కార్మిక నియమావళులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగుతాయని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే రాబోయే ఎన్నికల్లో తీవ్ర రాజకీయ పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే తమ బలమని, హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉదృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు, ఉమ్మడి జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌డీ మౌలాలి, మహాసభ అధ్యక్షులుగా కేవీ కృష్ణ గౌడ్, పాలపర్తి మస్తాన్‌రావు, షేక్ కాశింపీరా వ్యవహారించారు. డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పి.ప్రభాకర్‌రావు, దాసరి మల్లిఖార్జునరావు, కనిగిరి కమ్యూనిటీ పార్టీ మండల కార్యదర్శి జీపీ రామారావు పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుండి ఏఐటీయూసీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పునఃప్రతిష్ఠ మహోత్సవాలు







**కనిగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

పట్టణంలోని రామాలయం వీధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పూల అలంకరణలు, అరటి తోరణాలు, చెరుకు గడలతో అందంగా తీర్చిదిద్దారు. హోమ, ప్రతిష్ఠ కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా తాటాకు పందిళ్లు ఏర్పాటు చేసి యాగశాలను శోభాయమానంగా అలంకరించారు. అమ్మవారి ప్రతిరూపాలను సుందరంగా ప్రతిష్టించి భక్తులను ఆకట్టుకున్నారు. 32 మంది పండితులచే వేదమంత్రాల మధ్య గణపతి పూజ, పుణ్యాహవచనం, మాతృక పూజ, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం కలశ స్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. యంత్రాలు, విగ్రహాలకు అభిషేకాలు నిర్వమించగా, గోపూజ, జలాధివాసం వంటి పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. బాలాలయం నుండి పూర్వం ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహాన్ని మేళతాలాలతో, జై వాసవి.. జైజై వాసవి నినాదాల మధ్య ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఆర్యవైశ్య మహిళలు స్వయంగా తయారు చేసిన పూలమాలతో అమ్మవారిని అలంకరించగా, ఆలయం ఆధ్యాత్మిక కాంతితో మెరిసింది. సాయంత్రం ఆర్యవైశ్య మహిళలచే లలిత సహస్రనామ, విష్ణు సహస్రనామ పారాయణాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి, కోశాధికారి బచ్చు వెంకట రమేష్, సంయుక్త కార్యదర్శి కోటా వెంకట తిరుపాలు, సంయుక్త కోశాధికారి నార్లపాటి మల్లిఖార్జునరావు, దంపతులు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వాహక సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు



**తాళ్లూరు,ఏప్రిల్ 8,ప్రభాతవార్త**

గుంటి గంగ భవాని ఆలయ సమీపంలోని ఓ పార్క్ వద్ద గోడౌన్ లో అక్రమంగా గృహ, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్నాయనే సమాచారంతో ఎస్పీ కె. శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐలు రవి బాబు రాఘవరావు, ఎస్సై నాగేశ్వరరావు,సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. గృహ 16, కమర్షియల్ 5 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. అధిక ధరలకు అమ్ముతున్నట్లు తమ దృష్టికి రావడంతో దుకాణం యజమాని పాదర్తి కుమార్ రాజా 6ఏ కేసు నమోదు చేశారు.

# సామాజిక తనిఖీలతో ఉపాధి పనుల్లో పారదర్శకత



**తాళ్లూరు, ఏప్రిల్ 8,ప్రభాతవార్త**

సామాజిక తనిఖీలతో ఉపాధి పనుల్లో పారదర్శకత లభిస్తుందని డ్వామా పీడీ గంగవరపు జోసఫ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక వెలుగు సమావేశపు మందిరంలో బుధవారం సామాజిక ప్రజా వేదిక నిర్వహించారు. సందర్భంగాడ్వామా పీడీ జోషఫ్ కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాల మేరకు ఉపాధి హామీ పనులు చేపట్టాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురుకి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి31 వరకు మండలంలో 652 పనులు రూ.7,94,03,533 కోట్లతో చేపట్టినట్లు చెప్పారు. అందులో 16 పంచాయితీలలో డిఆర్పీలు పరిశీలించి అందులో లోపాలను సభలో వెల్లడించారు. 16 పంచాయితీలలో రూ. 26,635 లు, జరిమానాల రూ.52 వేలు కలిపి మొత్తం 78,635 విధించారు. ముందుగా డ్వామా విజిలెన్స్ అధికారి 16వ సోషల్ ఆడిట్ లో మండలంలో రూ.1,14,166 లోపాన్ని గుర్తించినట్లు అందులో 51,289లు నిర్ధారణ అయినట్లు, అందులో రూ. 14,373లు రికవరీ చేసినట్లు మిగిలిన నగదును కూడ ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం రికవరీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటి కొండ శ్రీనివాసురావు,జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి,జిల్లా విజిలెన్స్ అధికారి ఏ.అశ్వనికుమార్ ఎంపీడీఓ పి.అజిత,ఎస్ ఆర్పి మల్లిఖార్జునరావు, ఏపీఓలు వెంకటేశ్వర్లు, మురళి,ఈసీ, టీఏలు, ఎఫ్ఏలు, సీవోలు పాల్గొన్నారు.

# గార్ల పాటికి డీఏన్ఆర్ శుభాకాంక్షలు

**అద్దంకి , ఎఫ్రియల్ 8, ప్రభాతవార్త**

భాస్కర్ సప్లై ఇర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన ఛాంబర్‌లో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరావు శాలువాతో అభినందనలు తెలిపారు వీరితో పాటు పలువురు మిత్రులు ఉన్నారు.



# స్వచ్ఛ్‌భారత్ బోర్డు మీటింగ్‌లో పాల్గొన్న చిన్ని




**అద్దంకి ,ఎఫ్రియల్ 8,ప్రభాతవార్త**

స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ బోర్డు మీటింగ్ సిఆర్‌డిఏ భవనంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి చైర్మన్ అధ్యక్షత వహించగా,బోర్డు డైరెక్టర్‌లు, పలువురు అధికారులు పాల్గొన్నారు. అద్దంకి నుండి కార్పొరేషన్ డైరెక్టర్ అయిన చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు కూడ బోర్డు మీటింగ్‌లో పాల్గొన్నారు.

## రేషన్‌షాపు బాధ్యతలను అధికారులకు అప్పగించిన గుంజి కుటుంబ సభ్యులు



**అద్దంకి , ఎఫ్రియల్ 8, ప్రభాతవార్త**

గుంజి హనుమంతరావు మార్చి 26న అకస్మికంగా మరణించారు. ఈయన బల్లికురవ మండలం కొత్తూరు గ్రామ రేషన్ షాపు1993 సంవత్సరం గొట్టిపాటి హనుమంతరావు గారి సహకారంతో సోమిశెట్టి రామకోటేశ్వరరావు నాటి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో హనుమంతరావుకు రేషన్‌షాపు ఇప్పిచ్చారు.ఆ రోజు నుంచి హనుమంతరావు మరణానంతరం వరకు 33 సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు రేషన్ షాపు సేవలను అందించారు. ఆయన మరణ అనంతరం బుధవారం హనుమంతరావు కుటుంబసభ్యులు స్వచ్ఛందంగా వీఆర్వో. వీఆర్ఏలకు గ్రామ పెద్దలు సోమిశెట్టి రామకోటేశ్వరరావు సమక్షంలో షాపుకు సంబంధించిన మిషన్‌లు, కాటాలు, అప్పగించడం జరిగింది. ఇంతకాలం సహకరించిన మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ గారికి అలాగే గతంలో మాకు సహకరించిన అద్దంకి నియోజకవర్గ నాయకులకు, కొత్తూరు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా మా కుటుంబం తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గుంజి హనుమంతరావు సతీమణి, కుటుంబసభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# వివిపాలెం తహసిల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ

## - ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి వలేటివారిపాలెంలో కలెక్టర్ రాజాబాబు



**కందుకూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

రెవిన్యూసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు.బుధవారం ఆయన వలేటివారిపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పలు రెవెన్యూ సమస్యలు, గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరిస్తున్న తీరును ఆయన సమీక్షించారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. మండలానికి త్వరలోనే రెగ్యులర్ తహసీల్దారును నియమిస్తామని చెప్పారు.అర్జీదారులకు సహేతుకమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు.మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక అధికారులతో సమీక్షించారు. పోలినేనిచెరువు, అయ్యవారిపల్లె ప్రాంతాలలో మైనింగ్ చేపట్టనున్న జె.ఎస్.డబ్ల్యు. కంపెనీ కోసంఅవసరమైన భూముల లభ్యత,వాటి సర్వే,సేకరణ కోసం స్థానికంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ ఆరా తీశారు. 167 (బి) రోడ్డుకు భూసేకరణ పరిహారం చెల్లింపుపైనా తీరుతెన్నులను విశ్లేషించారు.ఈపనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మండలంలో ఉపాధి హామీ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు.కూలీలను పూర్తిస్థాయిలో ఉపాధిపనులలో భాగస్వాములను చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మంచినీటి ట్యాంకుల శుద్ధీకరణ ప్రక్రియలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన పునరుద్ఘటించారు. నీటి వనరులకు అవసరమైన మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార-జలహారతి కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక పైనా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కార్యక్రమాలను మండల స్థాయిలో అధికారులు సమన్వయంతో చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని రికార్డు రూము, ఇతర సెక్షన్లను వారు పరిశీలించారు. రికార్డుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.రామచంద్రాపురంలో దేవుడి భూముల ఆక్రమణలను తొలగించాలని సిరిగిరి కొండారెడ్డి, నాగిరెడ్డి మాలకొండయ్య తదితరులు కలెక్టర్‌కి వివరించారు.తమ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతోనూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మధుబాబు,ఎంపీడీవో శంకరరావు, ఏపీవో దయాసాగర్ తదితరులు ఉన్నారు. ఇతర అధికారులు ఉన్నారు.

# 12న దర్శి ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష



**దర్శి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

దర్శి ఆదర్శ పాఠశాలలో 12వ తేదీన ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే హసీనా భాను తెలియజేశారు. అప్లై చేసిన విద్యార్థులు ఆన్‌లైన్ నందు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని అరగంట ముందే పరీక్షా కేంద్రానికి రావాలని తెలిపారు. ఈ విషయంపై మోడల్ స్కూల్లో 10తేదీన 10గంటలకు అవగాహన సదస్సు ఉంటుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

# ఆర్‌జీఎం దూడల ర్యాలీ





**దర్శి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని రాజంపల్లి గ్రామంలో ఆర్‌జీఎం దూడల ర్యాలీ బుధవారం జరిగింది. డీఎల్‌డీఏ ఈవో డాక్టర్ బి.మురళికృష్ణ, ఏవీహెచ్ దర్శి ఏడీ డాక్టర్ పురుషోత్తం రాజు, స్థానిక పార్టీ నాయకులు మారెళ్ళ వెంకటేశ్వర్లు ఈ ర్యాలీని ప్రారంభించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ దూడల సంరక్షణ, లింగ నిర్ధారణ వీర్యం,దూడల ర్యాలీ ప్రాముఖ్యత గురించి వివరించారు. పురుషోత్తం మాట్లాడుతూ గర్భిణీ పశువుల పోషణ, దాణా సమతుల్యత గురించి వివరించారు. డాక్టర్ ఎం.బసవయ్య, డాక్టర్ పులి వంశీలు దూడల నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి 33 దూడలు హాజరయ్యాయి. విజేతలకు బహుమతులు, మినరల్ బ్లాకులు, లివర్ టానిక్‌లను పంపిణీ చేశారు. అలాగే మొదటి,రెండవ, మూడవ బహుమతులను అందజేశారు. రైతులందరికి ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు దేవారెడ్డి నాయక్, బసవయ్య, పులి వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలి

## - జేసీ కల్పనా కుమారి



**ముండ్లమూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండలంలో పని చేస్తున్న రెవెన్యూ సిబ్బంది విధులపట్ల బాధ్యతవహించి విధులు నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని జేసీ కల్పనా కుమారి హెచ్చరించారు.బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ కల్పనా కుమారి మాట్లాడుతూ వీఆర్వోలపై అవినీతి ఆరోపణలు ఎక్కువ అయ్యాయని, కార్యాలయానికి వివిధ రకాల పనులకు వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతుల భూములకు సంబంధించి మ్యుటేషన్, ఇతరులు, జీరో ఖాతాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్స్, డిజిటల్ సైన్లు, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మండలంలోని రీ సర్వే ఎన్ని గ్రామాల్లో పూర్తయ్యాయి. పూర్తికాని గ్రామాలు వివరాలు తెలియజేయాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా సర్వే చేసి రిపోర్టులు ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం సీపీఐ నాయకులు సుంకర అంజిరెడ్డి, సీపీఎం నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను ఆమెదృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె భూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పలు గ్రామాలు రైతులు భూ సమస్యలు సంబంధించి అర్జీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీకాంత్, ఆర్ఐ పీవీ ఎస్ ఆర్ మూర్తి, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**బల్లికురవ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండలంలోని అత్యం తచరిత్ర ప్రాధాన్యత సంతరించుకున్న కొనిదెన గ్రామంలో బ్రహ్మగుండం క్షేత్రం వద్ద బుధవారం ఘనంగా సంతాన నాగేంద్ర స్వామి విగ్రమ ప్రతిష్ఠ నిర్వహించారు. సంతమాగులూరు మండలం మక్కెన వారిపాలెం గ్రామానికి చెందిన భక్తులు గుంజి దానామూర్తి దంపతులు తమకు సంతాన భాగ్యం కలిగితే సంతాన నాగేంద్రుడి విగ్రహ ప్రతిష్ఠ చేస్తామని మొక్కుకున్నారు. స్వామి తమకు వారసుడు కావాలన్న కోరిక తీర్చడంతో నాగేంద్రుని విగ్రమ ప్రతిష్ఠ చేసి తమ మొక్కుబడి తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అద్దంకి నాగ బ్రమ్మచారి బృందంచే పుణ్యాహ వచనం, అఖండ దీపారాధన, దీక్షా ధారణ, నవ నాగుల మండపానికి ప్రత్యేక ఆరాధన, జలధాన్యాది, పుష్పాదివాసా అనంతరం, ఉదయం 11.14 గంటలకు ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కొనసాగింది.

## ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలన్నదే సీఎం లక్ష్యం

## - రైతులకూ ఇబ్బందులు లేని విద్యుత్ సరఫరానే ధ్యేయం

## - ఉద్యోగుల కృషితోనే విద్యుత్ శాఖకు మంచి పేరు

## - సూర్యఘర్ వంటి పథకాల అమలులో సిబ్బంది పనితీరు భేష్

## -95 శాతం సంతృప్త స్థాయిలు ఉండేలా ఉద్యోగుల సేవలుండాలి

## - సీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి





**అద్దంకి, ఎఫ్రియల్ 8,ప్రభాతవార్త**

విజయవాడ ప్రజలపై అదనపు భారం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విజయవాడలోని గుణదలలో రూ.35 కోట్లకు పైగా వెచ్చించి నిర్మించిన ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల కృషితో, పనితీరు కారణంగా విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చిందని మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. అంతరాయాలు,లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా విద్యుత్ శాఖ పని చేస్తోందని అన్నారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలులో కూడా సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు విద్యుత్‌శాఖపై నమ్మకం పెరుగుతోందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. 95 శాతం ప్రజల సంతృప్త స్థాయిని అందుకునేలా సిబ్బంది మరింత సమర్థవంతంగా పని చేయాలని మంత్రి గొట్టిపాటి పిలుపు నిచ్చారు.

# తల్లికి చెల్లికి తేడా తెలియని ఎబిఎన్ రాధాకృష్ణ

## - అద్దంకి వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ అశోక్



**అద్దంకి ,ఎఫ్రియల్ 8, ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలపై ఏబీఎన్ రాధాకృష్ణ ప్రసారం చేసిన నికృష్ట వ్యాఖ్యలపై బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏబీఎన్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అమరావతి పేరిట లక్షల కోట్లు అవినీతికి పాల్పడుతున్నారు దానిని జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించినందుకు ప్రజలను పక్కదారి పట్టించేందుకు ఇళ్లలో ఆడవారిని ఆగౌరపరచడం ఎంతవరకు సమజసం అని చింతలపూడి ప్రశ్నంచారు. గత ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యే మీ ఇంట్లో ఆడవారి పై ఒక నోరు జారితే ఏం చేశారు మాకు తెలుసు నేను ప్రత్యక్ష సాక్షిని, ఆరోజు ఆ స్త్రీకి జగనన్న ఎంత గౌరవం ఇచ్చాడో తెలుస్తుంది నాకు తెలుసు ఆరోజు నా భార్య నన్నారు, నా తల్లి నన్నారు, అని గగ్గోలు పెట్టారు కదా, మీ ఇళ్లల్లో నీ తల్లి, నీభార్య నే ఆడవాళ్ళ మిగతావాళ్లు ఆడవాళ్లు కాదా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోని ఆడవారిని కించపరిచి మాట్లాడుతుంటే ఆడబిడ్డలకు అన్యాయం జరిగితే నేనున్నాను అరగంటలో వాళ్ళ అంతు చూస్తాను అని అన్న సనాతని ఎక్కడున్నాడు? భార్యాభర్తల సంబంధం గురించి అవగాహన ఉన్నవాడు గౌరవం ఉన్నవాడు ఇటువంటి కోతలు కోస్తే వారిని ఖండించాల్సింది పోయి సపోర్ట్ చేస్తారా? 2029లో భగవంతుని ఒకటే కోరుకో కూటమి ప్రభుత్వం మాకు ఒక సరికొత్త దారి చూపింది ఐదు సంవత్సరాల క్రితం అనని మాటలను తీసుకువచ్చి నేడు కేసులు పెడుతున్నారు కదా, నేడు జరుగుతున్న వాటికి ప్రతి ఒక్క డాక్యుమెంటు వీడియోలు మా దగ్గర ఆధారాలు ఉంచుతున్నాము 2029లో 175 నియోజకవర్గాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఏబీఎన్ రాధాకృష్ణ నీ చేత మోకాళ్ళ దండ వేయించి క్షమాపణ చేపిస్తాం ఖబర్దార్, అలా చెప్పించకపోతే మేము వైయస్సార్సీపి నాయకులమే కాదు రాధాకృష్ణ అని చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు.

# రాతిముఖ మండపానికి లక్ష విరాళం



**అద్దంకి, ఎఫ్రియల్ 8, ప్రభాతవార్త**

అద్దంకి మండలంలోని సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామివారి ఆలయ రాతి ముఖమండపం కట్టుబడి నిమిత్తం పొదిలి వాస్తవ్యులు విరాళం అందజేశారు. ఆమేరకు కుమ్మితరామి రెడ్డి, కుమారుడు చిన్న ఓబుల్‌రెడ్డి దంపతులు దేవస్థానానికి లక్ష రూపాయలు విరాళం పాలక మండల అధ్యక్షుడు చుండూరు మురళీ సుధాకర్‌రావు,దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మధుమంచి తిమ్మనాయుడు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీరామమూర్తి, పాల్గొన్నారు. దాతలకు ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం తీర్థ ప్రసాదములు ఇచ్చి స్వామివారి ఆశీర్వచనం అందజేశారు.

# మినీబైపాస్‌లో విద్యుత్‌కరణ పనులు ప్రారంభం

## - రోడ్డు పడమర భాగంలో వీధిలైట్లు ఏర్పాటు - ప్రత్యేక ఆకర్షణ



**అద్దంకి , ఎఫ్రియల్ 8, ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని ఎన్‌ఎస్‌పి కాలువ ఇరువైపులా మినీబైపాస్ ఏర్పాటుచేసే ప్రక్రియ ప్రారంభమైయింది. అందులో భాగంగా ఇప్పటికీ ప్రాథమికంగా గ్రావెల్ రోడ్డు నిర్మాణం తుదిదశకు చేరుకుంది. అదే విధంగా విద్యుతీకరణ పనులు కూడ రెండు వైపులా స్తంభాలు ఏర్పాటు, వైర్‌లు లాగడం, లాంటి పనులు కూడ తుదిదశకు చేరాయి. ఇదిఇలా వుండగా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చురుకుగా సాగుతుంది. దీనితోపాటు రోడ్డు పడమర భాగంలో రేణింగవరం రోడ్డు వద్ద నుండి పాత హోలీఫెయిత్ వరకు 13 పోల్స్‌కు వీధి లైట్‌లను కూడ బుధవారం ఏర్పాటు చేసి, వాటిని వెలిగించడం కూడ జరిగింది. దీంతో మినీ బైపాస్ రోడ్డు విద్యుత్ లైట్‌తో ప్రత్యేక ఆకర్షణగా మారింది.

# రోటరీ ఆధ్వర్యంలో గార్లపాటి జన్మదిన వేడుకలు

## - వృద్ధాశ్రమంలో అన్నదానం







**అద్దంకి , ఎఫ్రియల్ 8, ప్రభాతవార్త**

రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో, అద్దంకిలో ప్రముఖ వ్యాపారవేత్త, పట్టణ టిడిపి సీనియర్‌నాయకులు,సీనియర్ రోటేరియన్, భాస్కర్ సప్లయర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావు జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం సింగరకొండలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమములో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు దంపతులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు సెక్రటరీ అళహరి హరిప్రసాద్,తమ్మన శ్రీనివాసరావు,పువ్వాడ రామకోటేశ్వరరావు,ఊటుకూరు రామకోటేశ్వరరావు, పసుపులేటి ఆంజనేయులు, మహాలక్ష్మిరెడ్డి,చప్పిడి వీరయ్య,శివకుమారి,పార్వతి,లక్ష్మీ,అమ్జాద్ భాష,పిఎల్ వి.నరసింహారావు,సంకా సుబ్రహ్మణ్యం ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

